GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్




సంపుటి : 7 | సంచిక : 311 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 19.05.2025 | పేజీలు : 4

## భాగ్యనగరంలో
# మృత్యుఘోష
## భారీ అగ్నిప్రమాదం 17 మంది మృతి





**టి మీడియా, మే 18,హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ నగరంలోని చార్మినార్ పరిధిలో గుల్జార్ హౌస్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో రెండేళ్ల బాలుడు, ఏడేళ్ల బాలిక ఉన్నారు. ప్రమాద సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. భవనంలో చిక్కుకున్న కొంతమందిని వారు రక్షించారు. ప్రమాదం ధాటికి పలువురు స్పృహ కోల్పోయారు. బాధితులను చికిత్స నిమిత్తం ఉస్మానియా, హైదర్‌గూడ, డీఆర్‌డీవో ఆసుపత్రులకు తరలించారు. కాగా షార్ట్? సర్క్యూట్? వల్లే ప్రమాదం జరిగినట్లుగా అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ ఘటన స్థానికంగా ఒక్కసారిగా కలకలం రేపింది.

### మృతుల వివరాలు

ఈ ప్రమాదంలో 17 మంది మృతి చెందారు. మృతుల్లో రెండేళ్ల బాలుడుతో పాటు ఏడేళ్ల బాలిక కూడా ఉన్నారు. ఒక్కసారిగా ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా విషాదం అలుముకుంది. దట్టంగా పొగ కమ్ముకోవడంతో ఊపిరాడక స్థానికులు ఇబ్బందులు పడ్డారు. 1) ప్రహ్లాద్ (70)2) మున్నీ (70)3) రాజేందర్ మోదీ (65)4) సుమిత్ర (60)5) పంకజ్ (36)6) శీతల్ (35)7) వర్ష (35)8) రజిని (32)9) అభిషేక్ (31)10) హమే (7)11) ప్రియాన్స్ (4)12) ఇద్దు (4)13) రిషబ్ (4)14) ఆరుషి (3)15) అనుయాన్ (3)16) ఇరాజ్ (2)17) ప్రీతమ్ (ఏడాదిన్నర).

### ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. అగ్నిప్రమాదంలో పలువురి మృతి తనను కలచివేసిందని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారాన్ని ప్రధాని మోదీ ప్రకటించారు.

### ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన తెలంగాణ సర్కార్

**-ఘటనా స్థలాన్నిపరిసిలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



టి మీడియా, మే 18,హైదరాబాద్ : చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించి 17 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. తాజాగా బాధిత కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.సీఎం రేవంత్ సూచన మేరకు మధిర పర్యటనలో ఉన్న భట్టి, తన పర్యటన రద్దు చేసుకొని హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలో భట్టితోపాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఒక్కో బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నట్లు తెలిపారు. ఇది అత్యంత దురదృష్టకరమైన ఘటన అని అన్నారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని.. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని అన్నారు





### ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ ఆరా

పాతబస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై సీఎం ఆరా తీశారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్?ను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. మంటల్లో చిక్కుకున్న కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. పోలీస్, ఫైర్ విభాగం చేపడుతున్న చర్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించి సరైన వైద్య సాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ప్రమాద ఘటనా స్థలాన్ని కేంద్రమంత్రి కిషన్?రెడ్డి కూడా సందర్శించారు.మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఏపీ సీఎం : గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం పట్ల ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు విచారం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు

### ఘటనా స్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం

అగ్నిప్రమాద సమాచారం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి ఆయన వివరాలు తెలుసుకున్నారు. అగ్నిమాపక డీజీ నాగిరెడ్డి, సౌత్‌జోన్ డీసీపీ స్నేహా మిశ్రాలతో మాట్లాడి ఘటనపై ఆయన ఆరా తీశారు.

---

# పాక్ సాగుపై భారత్ 'రణబీర్ కెనాల్' దెబ్బ



**-చీనాబ్ నదీజలాలపై పూర్తిహక్కులు కోసంవ్యూహరచన**

**టి మీడియా, మే 18,ఢిల్లీ బ్యూరో :** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా సింధునదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్ ఇప్పుడు రణబీర్ కాలువను పొడిగించటంపై దృష్టి సారించింది. చీనాబ్ నదీజలాలపై పూర్తిహక్కులు తిరిగి పొందేందుకు వ్యూహరచన చేస్తోంది. అందులో భాగంగా జమ్ముప్రాంతానికి ప్రధాన నీటివనరుగా ఉన్న రణబీర్ కాల్వను 60కిలోమీటర్ల నుంచి 120 కిలోమీటర్లకు పొడిగించాలని కేంద్రం ఆలోచన చేస్తోంది. ఇది పాకిస్థాన్ వ్యవసాయరంగంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.

### రణబీర్ కాలువ పొడిగింపు

జమ్మూలో ఆయకట్టు పెంచటమే కాకుండా, చీనాబ్ జలాలపై పూర్తిహక్కులు తిరిగి పొందటమే లక్ష్యంగా రణబీర్ కాలువ పొడవును 60 కిలోమీటర్ల నుంచి 120 కిలోమీటర్లకు పొడిగించాలని కేంద్రం యోచిస్తోంది. ప్రస్తుతం రణబీర్ కెనాల్ 1400 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రవహిస్తుండగా, దాన్ని సామర్థ్యం పెంచాలని భావిస్తోంది. ఈ కెనాల్ సామర్థ్యం పెంచినా ఆ మేరకు నీటిని వాడుకోవటానికి అవసరమైన సాగుభూమి అందుబాటులో ఉంది.

### సింధూ జలాల ఒప్పందం

1960లో భారత్-పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం జరిగింది. ఆ తర్వాత భౌగోళిక, రాజకీయ పర్యావరణ పరిస్థితుల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. దీంతో సింధూ నదీ జలాల ఒప్పందం నిబంధనలపై మళ్లీ చర్చలు జరగాలని గతేడాదే పాకిస్థాన్‌కు భారత్ అల్టిమేటం ఇచ్చింది. 2024 సెప్టెంబర్‌లో స్పందించిన పాకిస్థాన్ సింధూ నదీ జలాలపై చర్చలకు సిద్ధమని ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద నదీవ్యవస్థల్లో సింధు నది ఒకటి. ఇది భారత్, చైనా, పాకిస్తాన్ గుండా ప్రవహిస్తుంది. ఈ నదీ వ్యవస్థలో సింధు, జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదులున్నాయి. అయితే 1947లో జరిగిన దేశ విభజన తర్వాత ఈ నదీజలాల అంశంపై భారత్-పాక్ మధ్య వివాదం నెలకొంది. ఈ వివాద పరిష్కారానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వం వహించింది. దశాబ్దకాలం సాగిన చర్చల తర్వాత సెప్టెంబర్ 19, 1960న ఇరుదేశాల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. తూర్పు నదులైన బియాస్, రావి, సట్లెజ్‌పై నియంత్రణ భారత్‌కు పశ్చిమనదులైన సింధు, చీనాబ్, జీలం జలాలపై నియంత్రణ పాకిస్తాన్‌కు దక్కింది. ఈ ఒప్పందం జరిగి దాదాపు ఆరున్నర దశాబ్దాలవుతోంది. ఇటీవలి సంవత్సరాల్లో నీటివాడకం, ఆనకట్టల నిర్మాణం, ఒప్పందం అమలుపై ఇరుదేశాల మధ్య వివాదాలు నెలకొన్నాయి.

### పాక్ సేద్యం కష్టమే!

ఇప్పుడు, జమ్మూలోని రణబీర్ కాలువ పొడవును పొడిగించాలని భారత్ తీసుకున్న నిర్ణయం సింధూ నదీజలాల ఒప్పందం ఉల్లంఘన కిందకు రాదు. ఎందుకంటే కేంద్రప్రభుత్వం ఈ ఒప్పందాన్ని నిలిపివేసింది. జమ్మూలోని అతి ముఖ్యమైన నీటిపారుదల వ్యవస్థల్లో రణబీర్ కాలువ ఒకటి. చీనాబ్ నది జలాలు ప్రవహించే ఈ కాలువ జమ్మూలోని సారవంతమైన భూములకు సాగునీరు అందిస్తోంది. ఈ ప్రాంత ఆర్థికవ్యవస్థకు కీలకంగా ఉంది. జమ్మూకశ్మీర్ మహారాజు రణబీర్‌సింగ్ హయాంలో నిర్మించినందున ఈ కెనాల్‌కు ఆయన పేరు పెట్టారు. సింధూ నదీ జలాల ఒప్పంద నిబంధనల ప్రకారం రణబీర్ కాలువను విస్తరించే హక్కు భారత్ ఉందని నిపుణులు అంటున్నారు. పశ్చిమ నదుల నీటితో కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్‌లో 13.4లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హక్కు ఉండగా, భారత్ కేవలం 6.42లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టులను మాత్రమే నిర్మించింది. ఆ నదీజలాలను నీటిపారుదల అవసరాలకు వాడుకోవటంతో పాటు జలవిద్యుత్ ప్రాజెక్టులను నిర్మించుకునే హక్కు భారత్‌కు ఉంది. సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసినందున భారత్ తన అవసరాలకు తగ్గట్టుగా కొత్త ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టవచ్చని నిపుణులు అంటున్నారు. రణబీర్ కాలువను పొడిగిస్తే పాకిస్తాన్ వ్యవసాయరంగాన్ని ప్రభావితం చేసే చీనాబ్ నది జలాలను గణనీయంగా మళ్లించవచ్చని సరిహద్దు జలాల సమస్యల నిపుణులు సిన్హా అన్నారు. రణబీర్ కాలువను ఇదివరకు అనేకమార్లు పునరుద్ధరించటంతోపాటు ఆధునీకరించారు. ఈ కాలువ హిమాలయ పర్వత ప్రాంతాల్లో హైడ్రాలిక్ ఇంజనీరింగ్‌కు నిదర్శనం. జమ్మూలో వ్యవసాయానికి వెన్నెముకగా ఉంది. నిరంతరం చేపడుతున్న ఆధునీకరణ పనుల వల్ల రణబీర్ కెనాల్ దశాబ్దాలకాలంగా జమ్ముప్రాంతానికి తాగునీరు, సాగునీరు అందిస్తోంది.

## ఇరుకు మెట్లు, దట్టమైన పొగ

**- ఒకే మార్గం ఉండటంతోఆటంకం**



**టి మీడియా, మే 18,హైదరాబాద్ బ్యూరో :** నగరంలోని చార్మినార్ సమీపంలో గుల్జార్ హౌస్ బిల్డింగ్ ప్రమాదంలో చాలా లోపాలు వెలుగుచూస్తున్నాయి. ఆ ఇంట్లో తరచూ విద్యుత్ సమస్య వచ్చిన విషయాన్ని అధికారులు గుర్తించారు. మంటలు అంటుకున్నప్పుడు లోనికి వెళ్లేందుకు కూడా సరైన మార్గం లేదు. ఇరుకు మెట్లు, దట్టమైన పొగ మధ్య ఫైర్ సిబ్బందికి లోనికి వెళ్లడం కష్టంగా మారింది. చివరకు తలుపులు పగలగొట్టి లోనికి వెళ్లాల్సి వచ్చింది.ఈ గుల్జార్ హౌస్ భవనం మొదటి అంతస్తులో వ్యాపారి కుటుంబం నివాసముంటోంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో నగల దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. సమ్మర్ హాలిడేస్ సందర్భంగా వ్యాపారి వద్దకు బంధువులు వచ్చారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడం వల్ల ఇంట్లో పొగ కమ్ముకుంది. దీంతో ఊపిరాడక పలువురు ఘటనా స్థలంలో స్పృహ తప్పి పడిపోయారు. ఘటనాస్థలికి చేరుకున్న రెస్క్యూ బృందాలు మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించాయి.

### సహాయక చర్యలకు ఆటంకం

ఇంట్లోకి పొగ చేరడంతో పాటు ఒకే మెట్ల మార్గం ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. నిచ్చెనలను ఉపయోగించి ఫస్ట్? ఫ్లోర్?కు అగ్నిమాపక సిబ్బంది వెళ్లారు. ఇంట్లోకి చేరే మార్గం లేకపోవడంతో తలుపులు పగులగొట్టి స్పృహ తప్పి ఉన్న పలువురిని బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని అంబులెన్స్‌లలో వివిధ హాస్పిటల్స్‌కు తరలించారు. వారిలో కొంతమంది మార్గమధ్యలోనే మృతిచెందారు. ఇప్పటివరకు 17మంది చనిపోగా పలువురు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

---

# రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యం కావాలి

## బిజెపియేతర సిఎంలకు స్టాలిన్ లేఖ



**టి మీడియా, మే 18,చెన్నై :** రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని పరిరక్షించేందుకు బిజెపియేతర ముఖ్యమంత్రులంతా ఐక్యం కావాలని సిఎం స్టాలిన్ కోరారు. రాష్ట్రబిల్లులపై నిర్ణయం

మిగతా 4లో..


# పాకిస్థాన్‌ను ఎండగట్టేందుకు భారత్ రెడీ

- అమెరికాకు థరూర్ బృందం
- యూకేకు రవిశంకర్ బృందం

మిగతా 4లో..



# యూట్యూబర్ విచారణలో విస్తుపోయే విషయాలు



- **పాక్ కోసం ఆమె గూఢచర్యం ఎలా జరిగిందంటే**

**టి మీడియా, మే 18,ఢిల్లీ బ్యూరో :**
భారత్‌లో ఉంటూ పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేసిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గురించి సంచలన విషయాలు బయటికొస్తున్నాయి. దిల్లీలోని పాక్ ఎంబసీలో డానిష్ అనే అధికారి ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నట్టు ఆమె యూట్యూబ్ వీడియోల్లో బయటపడింది. భారత ఆర్మీకి చెందిన సున్నితమైన సమాచారాన్ని ఆమె పాక్‌కు చేరవేసిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. డానిష్ సహకారంతో 4 కంటే ఎక్కువ సార్లు ఆమె పాక్‌లో పర్యటించిందని పేర్కొన్నాయి. పాకిస్థాన్ నిఘా వర్గాలకు చెందిన ఓ అధికారితో సన్నిహిత సంబంధం కొనసాగించి ఇండోనేషియా కూడా వెళ్లి వచ్చినట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

### పోలీసు కస్టడీ

ప్రస్తుతం 5 రోజుల పోలీసు కస్టడీలో ఉన్న జ్యోతి మల్హోత్రాకు చెందిన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా ఓ వీడియోలో దిల్లీలోని పాక్ ఎంబసీలో డానిష్ అనే దాయాది అధికారి ఇచ్చిన ఇఫ్తార్ విందులో జ్యోతి మల్హోత్రా పాల్గొన్నట్టు ఉంది. ఇఫ్తార్ ఏర్పాట్లను ప్రస్తావిస్తూ సూపర్‌గా డూపర్‌గా ఉన్నాయని ఆమె కొనియాడింది. ఈ ఈవెంట్‌లోనే పాకిస్థాన్ జాతీయ దినోత్సవం గురించి జ్యోతి మల్హోత్రా, డానిష్ మాట్లాడుకుంటున్నట్టు ఉంది. దిల్లీలోని పాక్ ఎంబసీలో ఇఫ్తార్ కార్యక్రమానికి వచ్చిన మిగతా వారితో జ్యోతి మల్హోత్రా కొంత సేపు మాట్లాడింది. వారిలో ఎవరైనా పాకిస్థాన్‌కు వెళ్లారా అని అడిగింది. వెళ్తే ఆ అనుభవాన్ని పంచుకోవాలని కోరింది. తనకూ పాకిస్థాన్‌కు వెళ్లాలని ఉందనీ కార్యక్రమానికి హాజరైన వారితో పేర్కొంది.

### పదేపదే పాక్ వెళ్లి

డానిష్ సహకారంతో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌కు 4 కంటే ఎక్కువసార్లు వెళ్లినట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. జ్యోతి మల్హోత్రా యూట్యూబ్ ఛానెల్‌లో ఆమె పాకిస్తాన్ పర్యటనను డాక్యుమెంట్ చేసిన అనేక వీడియోలు ఉన్నాయి. వాటిలో "పాకిస్థాన్‌లో భారత అమ్మాయి", "లాహోర్‌ను అన్వేషిస్తున్న భారత అమ్మాయి", "కటాస్ రాజ్ ఆలయంలో భారత అమ్మాయి", "పాకిస్థాన్‌లో లగ్జరీ బస్సును నడిపిన భారత అమ్మాయి" వంటి శీర్షికలు ఉన్నాయి. పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె మరియం నవాజ్ షరీఫ్‌ను ఈ యూట్యూబర్ కలిసినట్టు ఓ ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో లభ్యమైంది. దిల్లీలోని పాకిస్థాన్ ఎంబసీలో డానిష్‌తో ఈ యూట్యూబర్ చాలా సార్లు కలిసినట్టు పోలీసుల విచారణలో తేలింది. పాకిస్థాన్ నిఘా వర్గాల అధికారులతో టచ్‌లో ఉందని తేలింది. వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్‌ను ఉపయోగించి భారత ఆర్మీకి చెందిన సున్నితమైన సమచారాన్ని పాక్‌కు చెరవేసినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. జ్యోతి మల్హోత్రా జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ సహా కొన్ని ప్రాంతాల్లో పర్యటించింది. ఈ నేపథ్యంలోనే మరింత లోతుగా ఆమెను విచారిస్తున్నట్టు తెలుస్తోంది.

### పాకిస్థాన్? కోసం గూఢచర్యం

పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ, భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై హరియాణాలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా ఆరుగురిని పోలీసులు ఇంతకుముందు అరెస్టు చేశారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని తెలిపారు. ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

### ఆమె బ్యాక్?గ్రౌండ్ ఏంటి?

జ్యోతి మల్హోత్రా ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్. హరియాణాలోని హిసార్‌కు చెందినప్పటికీ ఆమె కుటుంబం దిల్లీలో ఉంటోంది. యూట్యూబ్‌లో జ్యోతి మల్హోత్రాకు 3.7 లక్షలకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 1.3 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. పాక్ అధికారుల సాయంతో నాలుగు కంటే ఎక్కువ సార్లు దాయాది దేశంలో ఆమె పర్యటించారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో ఆమె అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. పాకిస్థాన్ నిఘా సంస్థకు చెందిన ఓ అధికారితో ఆమె సన్నిహిత సంబంధం కొనసాగించిందని, ఇండోనేషియా కూడా వెళ్లొచ్చిందని తెలిపారు.

## డానిష్ సూచనతో

భారత్‌కు వచ్చిన తర్వాత డానిష్‌తో జ్యోతి మల్హోత్రా సంప్రదింపులు కొనసాగించినట్టు పోలీసులు తెలిపారు. అతడి సూచన మేరకు, అహ్వాన్ అనే వ్యక్తిని ఆమె కలుసుకుందని చెప్పారు. పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను ఆమెకు అతడు పరిచయం చేశాడని సమాచారం. ఎవరి కంటాపడకుండా ఉండేందుకు తన పాకిస్థానీ కాంటాక్ట్‌ల వివరాలను ఇతర పేర్లతో సేవ్ చేసినట్లు ఆమె అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆమె నిరంతర సంబంధాలు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ ఉల్లంఘన కిందికే వస్తుందని పోలీసులు వెల్లడించారు. ఆమె పంపిన సమాచారం, ఇతరుల ప్రమేయం గురించి అధికారులు ఆరా తీస్తున్నారు. జ్యోతి మల్హోత్రాకు చెందిన ఫోన్, ల్యాప్‌టాప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆమె బ్యాంకు ఖాతా లావాదేవీలను పరిశీలిస్తున్నారు. గూఢచర్యం కేసులో ఎక్కువగా వినిపిస్తున్న డానిష్ అనే పాక్ ఎంబసీ అధికారిని ఈ నెల 13న భారత్ బహిష్కరించింది. గూఢచర్యం ఆరోపణలతో డానిష్‌ను బహిష్కరించినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి.

---

## హిందూ రాష్ట్ర సభ జనరల్ సెక్రటరీగా బచ్చురాము

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో:**



హిందూ రాష్ట్ర సభకు వనపర్తి మాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్రానికి జనరల్ సెక్రెటరీగా బచ్చు రాము కు ఇవ్వడం జరిగింది. హిందూ రాష్ట్ర సభ జాతీయ అధ్యక్షులు సౌపర్నిక వాజేంద్ర పురి, హిందూ రాష్ట్ర సభ తెలంగాణ అధ్యక్షురాలు నారాయణదాసు జ్యోతి రమణ హిందూ రాష్ట్ర సభ తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీగా శ్రీ బచ్చురామును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బచ్చురాము మాట్లాడుతూ బిజెపి పార్టీని బలోపేతం చేయాలని వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బాధ్యత ఇవ్వడం జరిగింది బాధ్యత తీసుకున్నప్పటి నుండి ఎన్నో రకాలుగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ విధంగా పార్టీని బలోపేతం చేయడం తన వంతు చేయడం జరిగింది. తనపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు సౌపర్నిక వాజేంద్ర పురి, రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్ జ్యోతి రమణ కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## మినీ బస్టాండ్ ఏర్పాటు చేయాలి

- **స్టాప్ ఉన్న ఆపని డ్రైవర్లు**

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :**




మాతా శిశు ఆరోగ్య కేంద్రంతో వనపర్తిలో మరింత చేరువైన ప్రసూతి వైద్య సేవలు, కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు, గర్భవతులు, శిశువుల కోసం గోపాల్ పేట రహదారిలోని నర్సింగాయపల్లి శివారులో రూ.17 కోట్లతో మాతా శిశు ఆరోగ్య కేంద్రం నిర్మాణ చేశారు. కాని వనపర్తి పట్టణ కేంద్రానికి సుమారు 3 నుండి 4 కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే సామాన్య ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, బాలింతలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. నాడు వనపర్తి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నప్పుడు సేవలు తీసుకున్నామని. కానీ నేడు వనపర్తి నుండి దూరంగా ప్రభుత్వ ఆసుపత్రి ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు పేషెంట్లు, వృద్ధులు అంటున్నారు. అంతే కాకుండా ఆర్టీసీ బస్సు కూడా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు ఆపకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు కూర్చో కూర్చోవడానికి కుర్చీలు లేక ఎండలో నిలబడి వర్షంలో నాని అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆసుపత్రికి పోవాలంటే 200 - 500 కిరాయి పెట్టుకొని వాహనం తీసుకపోవాల్సిన అవసరం ప్రస్తుతం ఉందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్, రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పట్టించుకోని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మినీ బస్టాండ్ ను ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు. ఆర్టీసీ బస్సులను ఆపే విధంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## దాహార్తిని తీర్చిన మాజీ సర్పంచ్

- **బోర్లకు మరమ్మతులు చేయించిన లావణ్య**

**టీ మీడియా,మే 18,గోదావరిఖని :**



రామగిరి మండలం, ముస్త్యాల గ్రామం ఎస్సీ కాలనీలో రెండు బోర్లు చెడిపోవడంతో కాలనీ వాసులు మంచినీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య కు బోర్లు మరమ్మత్తులు చేయించమని తెలుపగా మానవతా దృక్పథంతో సానుకూలంగా స్పందించి పదవి ఉన్నా,లేకున్నా గ్రామ సేవే నా లక్ష్యం అని మరమ్మతులు చేయించి కాలనీవాసుల మన్ననలు పొందారు. లావణ్య మాట్లాడుతూ…నేను పదవిలేని కాలంలోనే ప్రజాసేవ చేశానని ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకొన్నానని అలాగే నాకు పదవి ఉన్నా లేకున్నా,నేను గ్రామ సేవ చేయడంలో ముందు ఉంటానని అన్నారు. ముందు ముందు గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని అన్నారు. బోర్లు మరమ్మతులు చేయించడం పై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**టీ మీడియా,మే 18,గోదావరిఖని :**
విశ్వకళ హై స్కూల్ లో విద్యనభ్యసించిన 2001-2002,10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం గోదావరిఖని పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు నాటి స్మృతులను నెమరు వేసుకొని ఒకరికొకరు అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రసంగిస్తూ విశ్వకళ హై స్కూల్ లోని నాటి అధ్యాపకులు తమకు బోధించిన విద్య విలువలతో కూడుకున్నదని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తమకు నేర్పిన క్రమశిక్షణ, సూచనలు, సలహాలతో నేడు మా భవిష్యత్తును తీర్చిదిద్దుకున్నామన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ… అధ్యాపకుల మార్గదర్శకాలను పాటించిన విద్యార్థులు ఎల్లప్పుడు తమకు తాము తీర్చిదిద్దుకోగలిగి, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు అన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వకళ హైస్కూల్ కరస్పాండెంట్ పిల్లి రాజమౌళి, పలువురు ఉపాధ్యాయులు మోహన్, నర్సింగరావు, శ్రీనివాస్, వెంకట్, శ్రీధర్, రహీం లను విద్యార్థులు శాలువాలు, జ్ఞాపకాలతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా "మెగా జాబ్ మేళా"

- **అధిక సంఖ్యలో పాల్గొన్న నిరుద్యోగ యువత**

**టీ మీడియా,మే 18,గోదావరిఖని :**



గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో భారి ఎత్తున నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, హర్కర వేణుగోపాల్ రావు ప్రభుత్వ సలహా దారు, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్, డి.సత్యనారాయణ రావు డైరెక్టర్ (ఇ.అండ్.యం), డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్)అండ్(పా) కె.వెంకటేశ్వర్లు, కే.రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి, ఐయన్.టి.యు.సి, ఆర్జీ.1 ఏరియా ఉపాధ్యక్షులు సదానందం, పెద్ది నర్సింహులు సియంఓఏఐ జనరల్సెక్రటరి, రఘుపతిజియంహెచ్.ఆర్.డి, ఆర్జీ.1,2,3 జియంలు డి.లలిత్ కుమార్, సుధాకర్ రావు, బండి వెంకటయ్య, హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళాను ప్రారంభించటం జరిగింది శాసనసభలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ… నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా తెలంగాణా రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం సింగరేణి సంస్థ సిఅండ్ఎం.డి ఎన్.బలరాం ఐఆర్ఎస్ సూచనల మేరకు రామగుండం ఏరియా 1,2,3 ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఆదివారం ఎంతో ఘనంగా నిర్వహించటం జరిగిందని తెలిపారు. హైదరాబాదుకు చెందిన సుమారు 100 ప్రైవేటు కంపెనీలు పాల్గొనగా సుమారు 8000 వేల పై చిలుకు నిరుద్యోగులు పాల్గోనగా ఇందులో 3000 మందిని ఎంపిక చేసి ఉద్యోగ ఉత్తర్వులను అందజేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి యాజామన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్వ్యు ఆధారంగా సెలక్ట్ అయిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఉద్యోగ ఉత్తర్వులను అందజేయడం జరిగింది. ఉద్యోగ ఉత్తర్వులను అందుకున్న వారి కుటుంబాలు కుడా ఎంతో సంతోశానికి గురయ్యారు. ఈ అవకాశం కల్పించిన సింగరేణి సంస్థకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ మాట్లాడుతూ… సింగరేణి సంస్థ ద్వారా మొదటిసారిగా నిరుద్యోగులకు ఉపాది కల్పన కోసం తిలక్ నగర్ నందు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులను నిర్వహించి 100 మందికి పైగా ఉద్యోగ ఉపాది అవకాశాలు కుడా ఇదివరకే కల్పించటం జరిగిందని తేలిపారు. ఆలాగే వోల్వో ఆపరేటర్ శిక్షణ ఇచ్చి మరో 150 మంది అభ్యర్థులకు ఉపాది కల్పించడం జరిగినది. దీనివలన సంస్థలో పని చేసే ఉద్యోగులకే కాక పరిసర ప్రాంత, ప్రాభావిత గ్రామాల నిరుద్యోగులకు ఇది వారికి జీవోనోపాది అవుతుందని ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులను అభినందిచారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, నోబెల్ ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్ సురేష్, ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం అధికారులు, నాయకులు, వివిధ యూనియన్ ప్రతినిధులు, భారి ఎత్తున అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## భూ కబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి

- **కెసిఆర్ వెంటనే చర్యలు తీసుకోవాలి**
- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :**
భూకబ్జాలకు పాల్పడిన భూ కబ్జాదారుడిని సమర్థిస్తారా సస్పెండ్ చేస్తారా? మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పై కెసిఆర్, కేటీఆర్ లు వెంటనే చర్యలు తీసుకోవాలి. నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా, మనోపాడు మండలం, చందూర్ గ్రామంలో మాజీ మంత్రి బినామీల పేర్ల పై పై సర్వే నెంబర్ 57 లోని 2ఎకరాల 19 గుంటలు భూమిని భూ ఖబ్జా నిజమేనని నిర్ధారణ కావడం తో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసు లు జారీ చేశారని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు. తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తనపై వ్యక్తిగత దూషణలకు దిగిన తాను ఎన్నడూ ఎదుటి వ్యక్తి పై వ్యక్తిగత దూషణలకు దిగలేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన నిర్వాకం వల్లే నేడు మిల్లర్లు 700 కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని ఈ పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారు. వరి ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొంటామని అన్నదాతలు ఎవరు అధైర్య పడగలను ఆయన సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గాల్లో మంత్రి శ్రీనివాస రెడ్డి పర్యటన

- **పలు శుభకార్యక్రమాలకు హాజరు**

**టీ మీడియా, మే 18,కోదాడ/ పాలేరు / మధిర / ఖమ్మం :**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నీరా'జనం' పలికారు. కోదాడ, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించిన ఆయనకు స్థానిక కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాలకు హాజరైయ్యారు. కోదాడ నియోజకవర్గంలోని మోతె మండలం గొల్లగూడెంలో జరిగిన బత్తుల నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. పాలేరు నియోజవకర్గంలోని కూసుమంచిలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నర్సింహారావు తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ధర్మతండాలో గుగులోత్ ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. నేలకొండపల్లి మండలం అమ్మగూడెంలో పసుపులేటి సత్యనారాయణ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు తండా, కస్నాతండా, తనగంపాడు, తీర్థాల గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కాచిరాజుగూడెంలో పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఖమ్మం నియోజకవర్గంలోని ఎస్ఆర్ హెూమ్స్ లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం కట్టకూరు, ముదిగొండ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

## అగ్ని ప్రమాద ఘటన పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

- **బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**టీ మీడియా, మే 18,హైదరాబాద్:**



పాత బస్తీలోని మీర్ చౌక్ వద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం దురదృష్టకరమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియా కు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే వారు త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, క్షతగాత్రులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టణంలోని గార్డెన్ లో నిర్వహించిన రామచంద్రయ్య కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నిర్వహించిన ఆంజనేయ చారి కూతురు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించారు. ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కావలి భాస్కర్ కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులతో సందడి చేశారు. నాగవరం గ్రామంలో నిర్వహించిన దినేష్ భానుప్రియ ల వివాహానికి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శ

వనపర్తి పట్టణం 12వ వార్డు రాజనగరంకు చెందిన మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి నక్కరాజు అమ్మమ్మ నక్క బుచ్చమ్మ ఆదివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న శాసనసభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

### ఫైనాన్స్ బాధితులకు అండగా ఉంటా

రేవల్లి మండల కేంద్రానికి చెందిన సాయి ఫైనాన్స్ బాధితులకు తాను అండగా ఉంటానని శాసనసభ్యులు బాధితులకు భరోసా కల్పించారు. ఆదివారం రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో 32 బాధితులు ఎమ్మెల్యేని కలిసి సమస్యను వివరించారు. 1కోటి 32 లక్షల రూపాయలను మోసం చేశారని ఉపవాసం ఉంటూ కడుపు మార్చుకొని కూడబెట్టుకున్న సొమ్మును ఫైనాన్సు పేరా నమ్మించి మోసం చేశారని తమను ఆదుకోవాలని బాధితులు వాపోయారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఫైనాన్సర్ నుండి మీకు తిరిగి మీ డబ్బులను మీకు అప్పజెప్పేంత వరకు తాను అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కలిసిన వారిలో బాధితులు కుర్వ పర్వతాలు, కాళ్ల లక్ష్మయ్య, నూకం బొందయ్య, కుర్వ మల్లేష్, పబ్బతి మల్లేష్, బాలచంద్రయ్య, కాళ్ల సాయమ్మ, కాళ్ళ శివుడు, గోపాల బుడ్డయ్య, బైని కుర్మయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టి మీడియా, మే 18, పినపాక ప్రతినిధి:**



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన3,20,000 లక్షల రూపాయల విలువగల చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆదివారం బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా, గుండాల, ఆళ్లపల్లి, మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండాల, ఆళ్లపల్లి, బూర్గంపాడు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌ను ఎండగట్టేందుకు
# భారత్ రెడీ

- అమెరికాకు థరూర్ బృందం
- యూకేకు రవిశంకర్ బృందం




**మీడియా, మే 18,ఢిల్లీ బ్యూరో :** ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదనే సందేశాన్ని ప్రపంచదేశాలకు పంపాలని నిర్ణయించిన భారత్ అందుకోసం విదేశాలకు పంపే ఎంపీలు, రాజకీయపార్టీల నేతల పేర్లను ఖరారు చేసింది. 7 బృందాలుగా వెళ్లనున్న 59 మంది సభ్యుల్లో ఎన్డీయే నుంచి 31మంది ఇతర పార్టీలవారు 20 మంది ఉన్నారు. ఈ మేరకు పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు 7 ప్రతినిధి బృందాల జాబితాలను ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ బృందాలకు సారథ్యం వహించే ఏడుగురు సీనియర్ ఎంపీల పేర్లను కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది.

### ఏ బృందంలో ఎవరెవరు ఉన్నారంటే?

1)బైజయంత్? పాండ బృందం (బీజేపీ ఎంపీ):పర్యటించే దేశాలు : సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియా

### బృంద సభ్యులు :

నిషికాంత్ దూబే (బీజేపీ), ఫాంగ్నాన్ కొన్యాక్ (బీజేపీ), రేఖా శర్మ (బీజేపీ), అసదుద్దీన్ ఒవైసీ (ఎఐఎంఐఎం), సత్నామ్ సింగ్ సంధు, 2)గులాం నబీ ఆజాద్, హర్ష్ ష్రింగ్లా, రవిశంకర్ ప్రసాద్ బృందం (బీజేపీ ఎంపీ):పర్యటించే దేశాలు : యుకె, ఫ్రాన్స్, జర్మనీ,ఇ యు , ఇటలీ, డెన్మార్క్‌బృంద సభ్యులు : దగ్గుబాటి పురంధేశ్వరి (బీజేపీ), ప్రియాంక చతుర్వేది (శివసేన (యూబీటీ)), గులాం అలీ ఖతానా, అమర్ సింగ్ (కాంగ్రెస్), సమిక్ భట్టాచార్య (బీజేపీ), ఎంజె అక్బర్, పంకజ్ సరన్.

3. సంజయ్ కుమార్ ఝా బృందం: పర్యటించే దేశాలు : ఇండోనేషియా, మలేషియా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, జపాన్, సింగపూర్

**బృంద సభ్యులు :** అపరాజిత సారంగి (బీజేపీ), యూసుఫ్ పఠాన్ (తృణమూల్ కాంగ్రెస్), బ్రిజ్ లాలా (బీజేపీ), జాన్ బ్రిట్టాస్ (సీపీఎం), ప్రదాన్ బారుహ్ (బీజేపీ), హేమంగ్ జోషి (బీజేపీ), సల్మాన్ ఖుర్షీద్, మోహన్ కుమార4. శ్రీకాంత్ ఏక్?నాథ్? శిందే బృందం (శివసేన ఎంపీ )పర్యటించే దేశాలు : యుఏఈ, లైబీరియా, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్బృంద సభ్యులు : బన్సూరి స్వరాజ్ (బీజేపీ), ఇటి మహమ్మద్ బషీర్ (ఐయుఎంఎల్), అతుల్ గార్గ్ (బీజేపీ), సస్మిత్ పాత్ర (బీజేడీ), మనన్ కుమార్ మిశ్రా (బీజేపీ), ఎస్ఎస్ అహ్లువాలియా, సుజన్ చినోయ్5. శశిథరూర్ బృందం (కాంగ్రెస్ ఎంపీ)పర్యటించే దేశాలు : అమెరికా, పనామా, గయానా, బ్రెజిల్, కొలంబియాబృంద సభ్యులు : శాంభవి (%వూ%ీ% (రామ్ విలాస్)), సర్ఫరాజ్ అహ్మద్ (%జీవీ), +వీ% హరీష్ బాలయోగి (టీడీపీ), శశాంక్ మణి త్రిపాఠి (బీజేపీ), భువనేశ్వర్ కలిత (బీజేపీ), మిలింద్ మురళీ దేవరా (శివసేన), తరంజిత్ సింగ్ సంధు, తేజస్వి సూర్య (బీజేపీ)6. కనిమొళి కరుణానిధి బృందం (డీఎంకే ఎంపీ)పర్యటించనున్న దేశాలు : స్పెయిన్, గ్రీస్, స్లోవేనియా, లాట్వియా, రష్యాబృంద సభ్యులు : రాజీవ్ రాయ్ (ఎస్?పీ), మియాన్ అల్తాఫ్ అహ్మద్ (ఎన్?సీ), బ్రిజేష్ చౌతా (బీజేపీ), ప్రేమ్ చంద్ గుప్తా (ఆర్?జేడీ), అశోక్ కుమార్ మిట్టల్ (ఆప్), మంజీవ్ పూరి, జావేద్ అష్రఫ్.7. సుప్రియా సులే బృందం (%చీజూ% (శరద్ పవార్ వర్గం) ఎంపీ)పర్యటించనున్న దేశాలు : ఈజిప్ట్, ఖతార్, ఇథియోపియా, దక్షిణాఫ్రికాబృంద సభ్యులు : రాజీవ్ ప్రతాప్ రూడీ (బిజెపి), విక్రమజీత్ సింగ్ సాహ్నీ (ఆప్), మనీష్ తివారీ (కాంగ్రెస్), అనురాగ్ సింగ్ ఠాకూర్ (బిజెపి), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టిడిపి), ఆనంద్ శర్మ, వి మురళీధరన్, సయ్యద్ అక్బరుద్దీన్.ఎంపీలు కాని వారికీ బృందాల్లో చోటుఆపరేషన్ సిందూర్ గురించి కేంద్రం ఏర్పాటుచేసిన ఏడు అఖిలపక్ష ఎంపీల బృందాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, తెదేపా నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలు, జీహెచ్ఎం బాలయోగి, ఎంఐఎం నుంచి అసదుద్దీన్ ఓవైసీలకు స్థానం లభించింది. కాగా, ప్రస్తుతం ఏ సభలోనూ సభ్యత్వం లేని రాజ్యసభ మాజీ ప్రతిపక్ష నేత గులాంనబీ ఆజాద్, మాజీ కేంద్రమంత్రి ఎంజే అక్బర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సల్మాన్‌ఖుర్షీద్, మాజీ ఎంపీ ఎస్ఎస్ ఆహ్లూవాలియాలకూ ఇందులో చోటు దక్కడం గమనార్హం. ఏ గ్రూపులోనూ ఆర్?ఎస్?, వైసీపీ, జనసేన సభ్యులకు స్థానం దక్కలేదు.

### మనస్సాక్షి మాట వినాలి : జైరాం రమేశ్

ప్రతిపాదించిన పేర్లను కేంద్రం బృందాల్లో చేర్చకపోవడంపై కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్? స్పందించారు. " రాహుల్ గాంధీ మే 16వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ముందు ఒక లేఖ రాశారు. మా పార్టీ నుంచి నాలుగు పేర్లను అఖిలపక్ష ఎంపీల ప్రతినిధి బృందం కోసం పంపాము. ఆనంద్ శర్మ, గౌరవ్ గొగోయ్, నాసిర్ హుస్సేన్, రాజా బ్రార్. ప్రభుత్వానికి మొదటి నుంచి దుష్ట ఉద్దేశాలు ఉన్నాయి. మేము పంపించిన జాబితాలో లేని మరో 4 పేర్లను జోడించారు. వారు(అధికార వర్గం) ఆపరేషన్ సిందూర్‌ను రాజకీయం చేస్తున్నారని మాకు తెలుసు, కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం జాతీయ ప్రయోజనాలే అత్యంత ముఖ్యమైనవని నమ్ముతుంది. అయితే లిస్ట్?లో నుంచి ఒక పేరును మాత్రమే చేర్చారు. అయితే అందులో మరో నలుగురు మా పార్టీ ఎంపీలు ఉన్నారు. వారు పార్టీ ప్రతినిధులు కాదు. కానీ వారు తమ మనస్సాక్షి మాట వినాలి. దానిని రాజకీయం చేయకూడదు. (ప్రభుత్వం జోడించిన) నలుగురూ సీనియర్ ఎంపీలు. వీరిలో ఒకరు మాజీ విదేశాంగ మంత్రి కూడా ఉన్నారు. ఆయన అనుభవజ్ఞుడు, ఆయనకు మంచి విదేశాంగ విధానం తెలుసు అనడంలో సందేహం లేదు. ఆయన తన మనస్సాక్షి మాట వినాలి. మా పార్టీ తరపున నాలుగు పేర్లు అడిగారు. మేము వాటిని ఇచ్చాము. దీనిపై రాజకీయాలు చేయడం సముచితం కాదు." అని జైరాం రమేశ్ అన్నారు.

# అగ్ని ప్రమాదంపై విచారణ

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**టి మీడియా, మే 18,హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ సిటీలోని గుల్జార్?హౌజ్?లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ఈ ప్రమాదానికి దారి తీసిన అసలైన కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా నివారణ చర్యలను చేపట్టాలని, ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.చిక్కుకున్న వారిలో 17 మంది మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన వారికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి అగ్నిమాపక శాఖ, పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్?లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సహాయక చర్యలను వేగవంతం చేయటంతో పాటు బాధితులకు మెరుగైన వైద్య సాయం అందించేందుకు అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లాలని సీఎం ఆదేశించారు. సంఘటన స్థలానికి వెళ్లిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ఐజీ నాగిరెడ్డి గారితో ఫోన్ లో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు. అక్కడున్న బాధిత కుటుంబీకులతో కూడా నేరుగా ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వం తరపున తప్పకుండా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఫైర్? సిబ్బంది సకాలంలో స్పందించటంతో భారీ ప్రాణనష్టం తప్పిందని, అగ్నిమాపక సిబ్బంది దాదాపు 40 మందిని ప్రాణాపాయ స్థితి నుండి సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారని ముఖ్యమంత్రి గారు అన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఫైర్? టీమ్? తమ శక్తి యుక్తులు ప్రదర్శించిందన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యం కావాలి

## బిజెపియేతర సిఎంలకు స్టాలిన్ లేఖ



**టి మీడియా, మే 18,చెన్నై :** రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని పరిరక్షించేందుకు బిజెపియేతర ముఖ్యమంత్రులంతా ఐక్యం కావాలని సిఎం స్టాలిన్ కోరారు. రాష్ట్రబిల్లులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించిన సుప్రీంకోర్టు తీర్పును ప్రశ్నిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీసుకున్న చర్యపై స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి సూచనలను వ్యతిరేకించాల్సిన సమయం వచ్చిందని, రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని పరిరక్షించేందుకు ఐక్యతను చాటుకోవాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఈ కీలకమైన అంశంలో మీ తక్షణ, వ్యక్తిగత జోక్యానికి ఎదురుచూస్తున్నానని స్టాలిన్ ఆదివారం బిజెపియేరత పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. మనమంతా సమన్వయంతో చట్టపరమైన వ్యూహాన్ని రూపొందించాలని బిజెపియేతర సిఎంలను కోరారు.తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ రాష్ట్ర గవర్నర్ ' కేసులో సుప్రీంకోర్టు తీర్పును సవాలు చేయడాన్ని ఉద్దేశిస్తూ.. రాష్ట్రపతి సుప్రీంకోర్టులో 14 ప్రశ్నలను లేవనెత్తారని అన్నారు. తమిళనాడు కేసులో ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు తన రాష్ట్రానికే మాత్రమే కాకుండా అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని అన్నారు. ఈ తీర్పు రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల మధ్య సమాఖ్య నిర్మాణాన్ని, అధికారాన్ని సమర్థిస్తుందని, దీంతో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర అసెంబ్లీలు రూపొందించిన బిల్లులను కేంద్రం నియమించిన గవర్నర్ అడ్డుకోవడాన్ని నిరోధించవచ్చని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు ఆమోదించే బిల్లులను అడ్డుకునేందుకు లేదా ఆలస్యం చేసేందుకు కేంద్రం గవర్నర్‌లను ఉపయోగించిన తీరుకు మనమంతా సాక్షులమని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర కేబినెట్ సలహామేరకే గవర్నర్ వ్యవహరించాలని, బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో నిరవధికంగా జాప్యం చేయరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని స్టాలిన్ తెలిపారు. అది అసెంబ్లీ ద్వారా తిరరిగి పంపితే, బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతులు చర్యలు తీసుకునేలా ఆర్టికల్ 200 మరియు 201 కింద స్పష్టమైన గడువు నిర్దేశించబడిందని పేర్కొన్నారు. ఈ తీర్పు రాజ్యాంగ పరిధిలో ముఖ్యమంత్రుల పాత్రలు మరియు బాధ్యతలను నిర్వర్తించే రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వం అనవసరంగా జోక్యం చేసుకోకుండా అడ్డుకుంటుందని అన్నారు.

# అటకెక్కిన సి అండ్ ఎం.డి హామీ
# జి.ఎం నియామకం ఎప్పుడు!

## -రూ. 4 కోట్ల తో కార్యాలయం నిర్మాణం




**టి మీడియా, మే 18, సత్తుపల్లి:** సత్తుపల్లి లో సింగరేణి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ ప్రారంభమై సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్న నేటికి జి.ఎం నియామకం లేకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సత్తుపల్లి నుండి సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తున్నా జి.ఎం కార్యాలయం , జి.ఎం నియామకం అందని ద్రాక్షలుగానే మిగులుతున్నాయి అని వాపోతున్న జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగులు. సత్తుపల్లిలో 2005 సంవత్సరం నుండి సింగరేణి సంస్థ కార్యాకలాపాలు సాగిస్తూ, లక్షల మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీస్తూ, కోట్లు గడిస్తుంది.కాని 2 మిలియన్ టన్నుల బొగ్గును అందిస్తున్న కొత్తగూడెంలో జి.ఎం ఉంటుండటంతో సత్తుపల్లి లో కార్మికులు , సిబ్బందికి తలనొప్పిగా మారిందంటున్నారు. సింగరేణి కార్మికులు. సత్తుపల్లిలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతి చిన్న పనికి కొత్తగూడెం జి.ఎం ఆఫీస్ కి వెళ్ళాల్సి రావటం తలనొప్పిగా మారిందని, ఇలా కష్టమని భావించిన ఉద్యోగులు సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి, స్థానికంగా సత్తుపల్లిలో జి.ఎం కార్యాలయం నిర్మించాలని కోరటంతో, ఉద్యోగుల ఒత్తిడి మేరకు 2022 అక్టోబర్16న సింగరేణి జి.ఎం కార్యాలయంకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.4 కోట్లతో జి.ఎం కార్యాలయం నిర్మాణం పూర్తి చేసినప్పటికి , కార్యాలయాన్ని ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని , కార్యాలయం నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్న సింగరేణి యాజమాన్యం జి.ఎం కార్యాలయం ప్రారంభ విషయంలో మీనమేశాలు లెక్కిస్తుండటంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కార్మిక సంఘాలు జి.ఎం కార్యాలయం ప్రారంభించాలని పలమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి కూడా యాజమాన్యం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని.స్వయంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఇటీవల సత్తుపల్లి పర్యటనలో భాగంగా సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపడతామని , జి.యం కార్యాలయం ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ అటకెక్కిందని ఉద్యోగులు , కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు కోట్లతో నిర్మాణం పూర్తయిన జీ.ఎం కార్యాలయం , జి.ఎం నియామకం లేకపోవటంతో, వృధాగా మిగిలిపోయిందంటున్నారు కార్మికులు. 20 సంవత్సరాలు చరిత్ర కలిగిన సత్తుపల్లి సింగరేణి లో జి.ఎం నియామకం జరగకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి అధికారులు , కార్మిక సంఘాల నాయకులు అడ్డుకుంటున్నారని సత్తుపల్లి లోని పలు సంఘాల నాయకులు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జి.ఎం నియామకం జరిగినట్లయితే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు రావడంతో పాటు , పలు కాంట్రాక్టులు దక్కే అవకాశం ఉంటుందని, జి.ఎం నియామకం చేపట్టకపోవడంతో చోటా, మోట కాంట్రాక్టులు అన్నీ కొత్తగూడెం వాళ్లకు దక్కుతున్నాయని. సత్తుపల్లి లో జనరల్ మేనేజర్ నియామకం చేపడితే ఇలాంటి ఎన్నో సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారమవుతాయని కార్మికులు తెలుపుతున్నారు.సత్తుపల్లిలో సింగరేణి సంస్థ జి.ఎం కార్యాలయం ప్రారంభమైతే సింగరేణి ప్రభావిత భూనిర్వాసిత నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని కార్మిక సంఘాల నాయకులంటున్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి రవాణా జరుగుతుండటంతో స్వయంగా సి అండ్ ఎండి బలరాం ఉద్యోగులను అభినందించి త్వరలోనే జి.ఎం నియామకం చేపడతామని హామీ ఇచ్చిన పట్టించుకోని స్థానిక అధికారులు.బొగ్గు ఉత్పత్తి లో సత్తుపల్లిని ముందు వరుసలో నిలబెట్టిన ఉద్యోగుల గురించి సింగరేణి యాజమాన్యం పట్టించుకోవట్లేదని , ఉద్యోగుల శ్రమ వల్ల సంస్థకు కోట్లాది రూపాయలు లాభం వస్తున్నా , సింగరేణి సంస్థ మాత్రం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడం లేదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సింగరేణి సంస్థకు ఉత్పత్తి , రవాణాలో తలమానికంగా ఉన్న సత్తుపల్లిని ఏరియాగా గుర్తించి జి.ఎం కార్యాలయం త్వరగా ప్రారంభించి ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యం కృషి చేయాలని కార్మిక సంఘాలు , కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు




## మందు బాబులకు
# బిగ్ షాక్..
## భారీగా పెరిగిన మద్యం ధరలు

**టి మీడియా, మే 18,హైదరాబాద్:** తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చింది. మద్యం ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం ధరలను పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ లిక్కర్ దుకాణాలకు సర్క్యులర్ జారీ చేసింది. ఫుల్ బాటిల్ పై రూ.40 మేర ధర పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. క్వార్టర్ మద్యం బాటిల్‌పై రూ.10 మేర ధర పెరగగా.. హాఫ్ బాటిల్‌పై రూ.20 మేర ధర పెరిగింది. కాగా.. తెలంగాణ సర్కార్ ఇటీవలే బీర్ల ధరలు పెంచిన విషయం తెలిసిందే.. ఇప్పుడు తాజాగా.. లిక్కర్ ధరలను కూడా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే, కొన్ని బ్రాండ్లపై మాత్రమే ప్రభుత్వం ధరలు పెంచినట్లు తెలుస్తోంది.. పెరిగిన ధరలు ఈ రోజు అర్ధరాత్రి నుంచి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.2020లో అప్పటి ప్రభుత్వం.. స్పెషల్ ఎక్సైజ్ సెస్‌ను ప్రవేశపెట్టింది. దాని ప్రకారం మద్యం బాటిళ్లపై సెస్‌ను పెంచారు.. అయితే.. స్పెషల్ ఎక్సైజ్ సెస్‌ను ఎక్సైజ్ శాఖ మళ్లీ ఇప్పుడు పునరుద్ధరిస్తూ చర్యలు తీసుకుంది.. ఈ కొత్త ఒప్పందం.. జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ఈ లోపే మద్యం ధరలు పెంచి డిస్టిలరీలు, డిస్ట్రిబ్యూటర్లు, సప్లై కంపెనీతో ఒప్పందాలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# శ్రీ భగవతి యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

## -సామాజిక సేవే శ్రీ భగవతి యూత్ ధ్యేయం



**టీ మీడియా,మే 18,గోదావరిఖని :** ఎన్టిపిసి కృష్ణానగర్ శ్రీ భగవతి యూత్ నూతన కార్యవర్గ సభ్యుల సమావేశం ఆదివారం ఎన్టిపిసి శ్రీ మై గ్రాండ్ హెూటల్ బ్యాంకెట్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో భగవతి యూత్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా, అధ్యక్షులుగా కాంకటి రవి గౌడ్, ప్రధానకార్యదర్శిగా పైడి సాయికుమార్, కోశాధికారిగా చంద్రశేఖర్ గౌడ్, అధికార ప్రతినిధిగా మాచిడి మహేందర్ గౌడ్ లతో పాటు మరికొంత మందినీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ మాట్లాడుతూ 17 ఏళ్లుగా భగవతి యూత్ ప్రజా సేవలో ఉంటూ, సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతూ వస్తుందని తెలిపారు. శ్రీ భగవతి యూత్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో శ్రీ భగవతి యూత్ సేవలు మరింత విస్తృతంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చేపడతామన్నారు. శ్రీ భగవతి యూత్ లో ఎవరైనా సభ్యులుగా చేరి సమాజ అభివృద్ధికి తమ వంతుగా తోడ్పాటు అందించాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కూడా కృష్ణా నగరే కాకుండా ఎన్టిపిసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా పరిష్కరించడంలో శ్రీ భగవతి యూత్ అగ్ర భాగాన నిలుస్తుందన్నారు. అనంతరం నూతన కార్యవర్గంను అతిథులు సన్మానించగా, కార్యక్రమ అతిథులను కార్యవర్గం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి సాగర్ రావు, వోళ్లాల సురేష్, పెట్టేం శ్రీనివాస్, రాధిక తిరుపతి,ఆడెపు పరందాము తదితరులు పాల్గొన్నారు.

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
T MEDIA
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook